**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04.01.2019.**

**<u>పోస్ట్ మాస్టర్‌గా పని చేస్తూ ఖాతాదారుల నగదును తన సొంతానికి వాడుకున్న కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.39/2013 సెక్షన్ 409, 420 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోమటిగుంట లాకులకు చెందిన డోకుపర్తి విల్సన్(58)పై ది.04.01.2019న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువై నందున నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గుడివాడ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోస్టల్ నందు పనిచేయు చున్న శిష్ట వెంకట శ్రీనివాస మూర్తి(42) అను అతని పరిధిలో గల కోమటిగుంట, లాకులకు చెందిన సబ్ పోస్టాఫీస్ నందు పని చేయుచున్న పై నిందితుడు ఖాతాదారులకు చెందిన ఆర్.డి అకౌంట్స్‌లోని నగదును తన సొంతానికి వాడుకుని ఖాతాదారులను మోసం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన మోసంపై శిష్ట వెంకట శ్రీనివాస మూర్తి(42) ఇన్స్‌ఫెక్టర్ గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.గుణరామ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోమటిగుంట లాకులకు చెందిన డోకుపర్తి విల్సన్(58)ను, ది.12.06.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోమటిగుంట లాకులకు చెందిన డోకుపర్తి విల్సన్(58)పై న్యాయ స్థానంలో నేరం ఋజువై నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.04.01.19న నిందితునకు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ కె.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో పది మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---